క్లుప్తంగా

'జగ్జీత్‌సింగ్ ప్రాణాలకు కేంద్రానిదే బాధ్యత'



నిజామాబాద్ సిటీ: ఢిల్లీలో రైతుల హక్కుల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న జగ్జీత్‌సింగ్ దల్లే వాలా ప్రాణాలకు ముప్పు వాటిల్లితే కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అన్నారు. నగరంలోని రైతు సంఘాల జిల్లా కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ.. కేంద్రం దొడ్డిదారిన మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చి రైతాంగాన్ని, వ్యవసాయాన్ని కార్పొరేట్ సంస్థలకు కుదువ పెట్టే కుట్ర చేస్తోందని మండిపడ్డారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతు నాయకులు దీక్షలు చేస్తున్నారని, రైతు నాయకుడు జగ్జీత్‌సింగ్ ఆమరణ దీక్ష 48 రోజులకు చేరిందన్నారు. జనవరి 26న దేశవ్యాప్తంగా ట్రాక్టర్ పరేడ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో పల్లపు వెంకటేశ్, దేవేందర్‌సింగ్, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

పసుపుబోర్డు సెక్రెటరీకి భగవద్గీత అందజేత



నిజామాబాద్ రూరల్: జాతీయ పసుపు బోర్డు సెక్రటరీ హేమలతకు మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మంచాల జ్ఞానేందర్ భగవద్గీతను అందజేశారు. జిల్లా కేంద్రంలో ప్రారంభించిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభ కార్యక్రమానికి వచ్చిన నేపథ్యంలో ఆమెకు భగవద్గీత అందజేసినట్లు జ్ఞానేందర్ పేర్కొన్నారు.

వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలి



నిజామాబాద్ రూరల్: వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలని మోపాల్ ఎస్సై యాదగిరిగౌడ్ పేర్కొన్నారు. బుధవారం మోపాల్ మండల కేంద్రంలో వాహనదారులకు అవగాహన కల్పించారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్‌లు, వాహన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

పసుపు బోర్డుతో జిల్లాకు ఖ్యాతి



నిజామాబాద్ సిటీ: జాతీయ పసుపు బోర్డును నిజామాబాద్‌లో ఏర్పాటు చేయడం రైతులకు దక్కిన గొప్ప గౌరవమని, దీంతో జిల్లాకు అంతర్జాతీయ ఖ్యాతి లభించనుందని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్ బాబు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జాతీయ పసుపు బోర్డు ఏర్పాటును సీపీఎం పార్టీ స్వాగతిస్తుందని పేర్కొన్నారు. జిల్లా పసుపు రైతుల చిరకాల కోరిక పసుపు బోర్డు ఏర్పాటు అని అన్నారు. జిల్లా రైతాంగం తరపున కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు దానికి కావాల్సిన వసతులను సమకూర్చాలన్నారు. పసుపు శుద్ధి కర్మాగారాలను ఏర్పాటు చేయటంతో పాటు ఎగుమతులకు, దిగుమతులకు వీలైనంత సౌకర్యాలను మెరుగుపర్చాలని పేర్కొన్నారు.

యువత సన్మార్గంలో నడవాలి



సిరికొండ: యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సన్మార్గంలో నడవాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పేర్కొన్నారు. మండలంలోని గడ్కోల్‌లో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో అమరవీరుల స్మారకార్థంగా జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో వి ప్రభాకర్, పి రామకృష్ణ, దేవరాం, గోదావరి, దామోదర్, బాబన్న, రమేశ్, లింబన్న, నారాగౌడ్, కిశోర్, రమేశ్, రమ, పుష్పలత, ఆశిష్, అనీస్, ఎర్రన్న, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



డిచ్‌పల్లిలో ముగ్గులు వేస్తున్న మహిళలు



సిరికొండలో..



ఇంటిలో నోములు ఇస్తున్న మహిళలు



మానవత సదన్ పిల్లలకు గాలిపటాలు అందజేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

ఘనంగా సంక్రాంతి సంబరాలు

- ముగ్గులతో ఆకట్టుకున్న మహిళలు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



ఆర్టీసీ కాలనీలో ముగ్గులు వేస్తున్న మహిళలు

సాక్షి నెట్‌వర్క్: జిల్లాలో సంక్రాంతి పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో ప్రజలు మూడు రోజుల పాటు పండుగను సంతోషంగా జరుపుకొన్నారు. మహిళలు తమ ఇంటి ఎదుట ముగ్గులు వేసి అందంగా అలంకరించారు. గొబ్బెమ్మలు ఉంచి పాలు పొంగించారు. యువతీ యువకులు గాలిపటాలను ఎగురవేశారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పలు ప్రాంతాల్లో గాలిపటాలను ఎగురవేసే కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసి వేడుకలను నిర్వహించాయి. డిచ్‌పల్లి మండల కేంద్రంలోని మావనత సదన్ పిల్లలతో కలిసి రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ప్రతినిధులు సంక్రాంతి వేడుకలు జరుపుకొన్నారు. సదన్ పిల్లలకు గాలిపటాలు, నువ్వులు, పల్లీల లడ్డులను అందజేశారు. జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ ఇందూర్, జేసీఐ అలుమ్ని క్లబ్ ఆధ్వర్యంలో నగరంలోని ఇంద్రాపూర్‌లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పిల్లలకు గాలిపటాలు పంపిణీ చేశారు.



పిల్లలకు గాలిపటాలు అందజేస్తున్న జేసీఐ సభ్యులు





పతంగులను ఎగురవేస్తున్న యువకులు



ధర్మారం(బి) గ్రామంలో ఆకట్టుకుంటున్న ముగ్గు



డిచ్‌పల్లి మండల కేంద్రంలో..



సుభాష్‌నగర్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు



మోపాల్‌లో ఆకర్షణగా నిలిచిన జై జవాన్.. జై కిసాన్ పేరిట వేసిన ముగ్గు







కూరగాయల మార్కెట్, పోచమ్మగల్లిలో వేసిన ముగ్గులు



జిల్లా కేంద్రంలో గాలిపటాలను ఎగురవేస్తున్న యువకులు

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

పసుపు బోర్డు ఏర్పాటుపై రైతుల హర్షం

సాక్షి నెట్‌వర్క్: జిల్లాలో జాతీయ పసుపు బోర్డును ప్రారంభించడంపై రైతులు, బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రూరల్ నియోజకవర్గంలోని పలు గ్రామల్లో ప్రధాని మోదీ, ఎంపీ అర్వింద్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. రాష్ట్రంలో పసుపును అధికంగా పండించే నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డును ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. పసుపు బోర్డు ఏర్పాటుకు ఎంపీ అర్వింద్ ఎంతో కృషి చేశారని రైతులు, బీజేపీ నాయకులు పేర్కొన్నారు. అదే విధంగా పసుపు బోర్డు చైర్మన్‌గా పల్లె గంగారెడ్డిని నియమించడం సంతోషంగా ఉందన్నారు. జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా నియమితులైన పల్లె గంగారెడ్డిని జిల్లా కేంద్రంలో బీజేపీ సిరికొండ నాయకులు ఘనంగా సన్మానించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సిరికొండలో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



జక్రాన్‌పల్లిలో..



పసుపు బోర్డు చైర్మన్‌ను సన్మానిస్తున్న సిరికొండ నాయకులు

సాగు భూమికి మాత్రమే భరోసా



ధర్పల్లిలో మాట్లాడుతున్న తహసీల్దార్

ధర్పల్లి: రైతులకు పంట పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా పథకం విషయంలో అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని తహసీల్దార్ మాలతి ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామంలో గుట్టలు, పంటలు పండని భూములను గుర్తించాలన్నారు. ఈనెల 16 నుంచి 19 వరకు గ్రామాల్లో భూములను పరిశీలించి జాబితాను అందజేయాలని సూచించారు. సమావేశంలో ఏవో వెంకటేశ్, ఆర్‌ఐలు రాజేశ్వర్, సిబ్బంది ఉన్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై సమీక్ష

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల సర్వేపై మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ సమీక్ష నిర్వహించారు. సర్వేను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో సతీశ్‌కుమార్, ఏవో దేవిక, ఎంపీవో యూసుఫ్‌ఖాన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇందల్వాయి: మండల కేంద్రంలో నేటి నుండి 19వ వరకు రైతు భరోసా సర్వే నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వెంకట్ రావు, వ్యవసాయ అధికారి శ్రీకాంత్ తెలిపారు. సర్వే చేపట్టే విధానంపై బుధవారం సంబంధిత అధికారులకు తహసీల్ కార్యాలయంలో అవగాహన కల్పించారు. గురువారం నల్లవెల్లి, లోలం, ఇందల్వాయి గ్రామాల్లో, 17న త్రయంబక్ పేట్, సిర్నాపల్లి, లోలం, 18న మల్లాపూర్, గౌరారం, డొంకల్, 19న గన్నారం, వెంగల్‌పాడ్ గ్రామాల్లో ధరణిలో నమోదై సాగులో లేని, సాగుకి యోగ్యం కానీ, ఇల్లు, వ్యాపార స్థలాలుగా మారిన భూముల వివరాలు సేకరించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు సర్వేకి సహకరించాలని కోరారు. విచారణ అధికారులుగా ఆర్‌ఐ మోహన్, డీటీ శైలజ, ఏఈవోలు హాజరవుతారని అన్నారు.

మోపాల్‌లో..

నిజామాబాద్ రూరల్: మోపాల్ మండలంలోని రైతు భరోసా సర్వే గురువారం నుంచి ఈ నెల 20 వరకు నిర్వహించనున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్ పేర్కొన్నారు. సర్వే నిర్వహించే అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా సంపత్



సంపత్

డిచ్‌పల్లి: ఎమ్మార్పీఎస్ డిచ్‌పల్లి మండల అధ్యక్షుడిగా సంపత్ నియామకం అయ్యారు. ఈ మేరకు బుధవారం జిల్లా అధ్యక్షుడు ప్రమోద్ నియామక ఉత్తర్వులను అందజేశారు. తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా నియమించిన జిల్లా, మండల నాయకులకు సంపత్ కృతజ్ఞతలు తెలిపారు.

వర్గీకరణ అమలుకు పోరాటం చేయాలి

నిజామాబాద్ అర్బన్: ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంతవరకు మాదిగలు పోరాటం చేయాలని మాదిగ ఐక్యవేదిక సంఘం జేఏసీ అధ్యక్షుడు గాడాల ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. దేశానికే అత్యున్నత న్యాయస్థానం మాదిగల వెనుకబాటుతనాన్ని గుర్తించి వర్గీకరణ చేయాలని ఆదేశించినా దేశంలో వర్గీకరణ అమలు ఆలస్యంగా జరగడం సరైంది కాదని అన్నారు.

ఆధ్యాత్మికం

కనుల పండువగా రథోత్సవం



నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని చక్రంగుడిలో గోదారంగనాథుల ప్రతిమలను భక్తులు రథంపై ఉంచి ఊరేగించారు. రథోత్సవం బ్రహ్మపురి, గాజుల్‌పేట, గురుద్వారా, ఠాణాగల్లి, పెద్దబజార్, శివాజీనగర్ మీదుగా ఆలయం వరకు సాగింది. రథోత్సవానికి భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఆలయానికి చేరుకున్న రథానికి ఆలయ అర్చకులు కందాళై నాగరాజుచార్య, రఘురామచార్య, నర్సింహామూర్తి, హైగ్రీవాచార్య ప్రత్యేక పూజలు నిర్వహించి డోలరోహణంతో ఉత్సవ విగ్రహాలను ఆలయంలోకి తీసుకెళ్లారు. కార్యక్రమంలో పండితులు సేనాపతి శ్రీనివాసచార్య, సముద్రాల రామాచార్య, నర్సింహాచార్య, గోవిందుల శ్రీవత్సస్, వైభవచార్య, నానికొండ, సేనాపతి, గురునాథ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

నిజామాబాద్ రూరల్: నగరంలోని న్యాల్‌కల్‌రోడ్‌లో ఉన్న శ్రీ కోదండ రామాలయంలో పౌర్ణమి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర అన్నదాన సేవా సంఘం సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కొండ నాగేందర్ గుప్తా, బెజుగం రాజు, శివకుమార్, కొమ్మ సుధాకర్ గుప్తా, మోటూరు వెంకటేశం గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం



నిజామాబాద్ రూరల్: నగరంలోని కంఠేశ్వర్‌లో ఉన్న నీలకంఠేశ్వరాలయంలో మంగళవారం రాత్రి శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించిన ఉత్తరాయణ శుభవేళ శివపార్వతుల కల్యాణాన్ని ప్రతి ఏడాది నిర్వహించడం ఆలయ సంప్రదాయమని ఈవో శ్రీరాంరవీందర్ తెలిపారు. ఆలయ అర్చకులు సుహాస్‌సకాయ్, మకరంద్, భక్తులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ అభిమాని

నిజామాబాద్‌అర్బన్/ ఖలీల్‌వాడి/ నిజామాబాద్ నాగారం: తెలంగాణ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను డీఈవో అశోక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో లాటికర్ రాము, మాలకొండయ్య, గంగాప్రసాద్, రవీందర్, మంగురాం, నరేశ్ రావు, అక్బర్ భాష, వేణుగోపాల్, రాంచందర్, ధర్మవీర్, వందన, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు. నగరంలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో డీసీపీ బస్వారెడ్డి చేతుల మీదుగా ఛత్రపతి శివాజీ మహరాజ్ సేవా సమితి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. లక్ష్మణ్‌రావు, రవి కుమార్, దిగంబర్, నరేందర్ బండారి, విజయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, అనిల్, ఆదిత్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. నగరంలోని పెద్దబజార్‌లో ఉన్న వైఎస్సార్ స్కూటర్ రిపేరింగ్ వర్క్‌షాప్ యజమాని నూరి భిక్షపతి రూపొందించిన నూతన క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. పవన్, ఈశ్వర్‌ప్రసాద్, రాజు, శ్రీనివాస్, రాజ్‌గణేశ్, మోహన్ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

నిజామాబాద్ రూరల్: విశ్వహిందూ పరిషత్ ఇందూర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దినేశ్ ఠాకుర్, గాజుల దయానంద్, రెబ్బ ఆనంద్, నాంపల్లి శేఖర్, బాసోల్ల నిఖేశ్, రజిత, ఐశ్వర్య, కార్యకర్తలు పాల్గొన్నారు. రూరల్ మండలంలోని మల్కాపూర్ తండాలో గ్రామ పెద్దలు, జగదాంబ సేవాలాల్ ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న వీహెచ్‌పీ సభ్యులు



మల్కాపూర్ తండాలో ముగ్గులు వేస్తున్న మహిళలు, యువతులు

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	80,400	వెండి(కిలో)	94,000
22 క్యారెట్స్	74,200	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	70	100	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	60	100	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	40	60
బీర్నీసుకాయ	40	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	30	50
పాలకూర	30	50	కరివేపాకు	70	100
మెంతికూర	25	50	చామగడ్డ	50	80
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
- స్క్రీన్-1 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-11.00, 1.40,4.30,7.30, 10.20
- స్క్రీన్-2 గేమ్‌ఛేంజర్(తెలుగు)-10.20, 1.20,4.30,7.30,10.30
- స్క్రీన్-3 డాకుమహారాజు(తెలుగు)-11.00, 1.35,4.25, 7.20, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
- స్క్రీన్-1 సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)- 10.00,1.05, 4.10,7.15,10.20
- స్క్రీన్-2 డాకు మహారాజు (తెలుగు)- 10.10, 1.20, 4.30, 7.40, 10.50
- స్క్రీన్-3 గేమ్ ఛేంజర్(తెలుగు)- 11.50, 3.20, 6.50,10.20
- స్క్రీన్ -4 పుష్ప-02(తెలుగు)-10.25, 6.00, 10.05 -గేమ్ ఛేంజర్(తెలుగు)-2.30

- లలితామహల్ గేమ్ ఛేంజర్(తెలుగు)
- దేవి డాకు మహారాజు(తెలుగు)
- నటరాజ్ గేమ్ ఛేంజర్(హిందీ)
- విజయ్ సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)